# 2017-18 PRESS NOTES

పాలకోల్లు దాసరి నారాయణరావు మహిళ కళాశాలలో బొబ్బిలి కి ఘన సన్మానము
ది7.2.2018వ.తేదీ న పాలకోల్లు దాసరి నారాయణరావు మహిళా కళాశాలలో నేటి సమాజం విధ్యార్ధినులు పాత్ర వినియోగదారుల రక్షణ చట్టం పై అవగహన సదుస్సుజరిగింది కళాశాల పిన్సపాల్ శ్రీమతి సిఎచ్.నాగమణి అధ్యక్షత న కామర్స్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రభుత్వ రక్షణ మండలి సభ్యులు పశ్చిమగోదావరి జిల్లా వినియోగదారుల సంఘాల సమైక్య అధ్యక్షుడు పాల్గొని  కల్తీ దగా మోషం అవినీతి లేని నవసమాజం ననర్మాణానికి విద్యార్ధినిలు క్రుషి చేయాలని పిలుపు నిచ్చారు రక్షణ చట్టం గురించి వివరించారు ఓటు అమ్ముకోకూడాదని సేల్ ఫోన్లు ఎక్కువగా వాడటం వలన వచ్చే అనారోగ్యలాను వివరించారు. శతపురష్కరగ్రహిత బోబ్బిలి సేవలను పిన్సిపాల్  లెక్చరర్లు పొగిడి బంగారయ్యా ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వైష్ పిన్సపాల్  డి.వి.వి.యస్.లక్ష్మి ఫిజక్సు లేక్చరర్ కమ్మిల రంగరావు కామర్స్ గురువులు యస్. లక్ష్మి
పి.అమిత  జి.హరతి సిబ్బంది పాల్గొన్నారు.
తిలకించండీ ఆశీస్సులు అందించాండి..




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగమణి

## చీరల అద్దకంపై విద్యార్థులకు శిక్షణ

యడ్లబజారు, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: చీరల అద్దకంపై రెండు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ నాగమణి తెలిపారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశం కల్పించే ఉద్దేశంతో చీరల అద్దకంపై శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతోపాటు వివిధ అంశాల్లో శిక్షణ పొందడం వల్ల ఏదో ఒక సమయంలో ఉపయోగపడుతుందన్నారు. నేర్చుకున్న విద్య వృథా కాదనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి.వి.ఎస్. లక్ష్మి, ఎస్. లక్ష్మి, షేక్ జరీనా బేగం, సుందర్‌సింగ్, ప్రమీలారాణి, బాలమణికంఠ, తులసి, శిరీష పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు




హెచ్ఐవిపై జరిగిన సెమినార్‌లో మాట్లాడుతున్న వక్త

**ప్రజాశక్తి - పాలకొల్లు**

స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్ఐవి, ఎయిడ్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నాగమణి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఐవి బాధితులు 2017 లెక్కల ప్రకారం 2లక్షల 69 వేల మంది ఉండగా, ఎయిడ్స్ రోగుల సంఖ్య నవంబర్ 2019 నాటికి ఒక లక్ష 90వేల మందికి దిగి వచ్చిందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న తగు చర్యల పట్ల ఆశించిన ఫలితాలు రాబట్టగలుగుతున్నామని అన్నారు. రెడ్ రిబ్బన్ కో ఆర్డినేటర్ ఎంటి ట్రైనర్ పి.రాజబాబు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ మీద సంపూర్ణమై, శాస్త్రీయమైన అవగాహన పెంచుకుని లైంగిక వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించేలా తగు సూచనలు ఇచ్చారు. సోమేశ్వరి పాలకొల్లు ఆసుపత్రి నుంచి విచ్చేసి యువతీ యువకులకు హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు గురించి తెలిపారు. కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ మెంబర్ ఎస్‌పి చంద్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. డివిఎస్ లక్ష్మీ వందన సమర్పణ చేశారు.

**నరసాపురం:** స్థానిక బిజిబిఎస్ మహిళా కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ జి.ప్రవీణ్ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పర్తి అమ్మాజీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పాలకొల్లు ఎఎస్ఎన్ఎం కళాశాల కామర్స్ లెక్చరర్ పిఒ, రెడ్ రిబ్బన్ కో-ఆర్డినేటర్ పెదపాటి రాజబాబు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ అనేది ప్రపంచ దేశాలన్నింటిని గడగడలాడిస్తున్న మహమ్మారి అన్నారు. దీని ప్రభావం మన రాష్ట్రంలో ఎక్కువగా ఉండడం అనేది విచారించదగ్గ విషయమన్నారు. ఎయిడ్స్ సోకిన బాధితుల్లో మహిళలు ఎక్కువగా ఉన్నారన్నారు. పలు సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించే ఎన్ఎస్ఎస్ సేవా సమితి ఈ రెడ్ రిబ్బన్ ద్వారా ఈ వ్యాధి సోకడానికి గల కారణాలను, వ్యాధి లక్షణాలను, నివారణ మార్గాలను ముందుగా కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, విద్యార్థిలు కలిసి పి.రాజబాబును సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ కె.రజని, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




ప్రొఫెసర్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

# హెచ్ఐవీపై అవగాహన పెంపొందించుకోవాలి




మాట్లాడుతున్న ఆరోగ్య పర్యవేక్షకుడు హరినాథ్

**యడ్లబజారు (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే:** హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై శాస్త్రీయమైన అవగాహన పెంపొందించుకోవాలని ఆరోగ్య పర్యవేక్షకుడు హరినాథ్ అన్నారు. దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్‌సీసీ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో హెఐవీపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు యువత భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ బాధితులకు ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా సకాలంలో మందులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్. నాగమణి, రెడ్ రిబ్బెన్ క్లబ్ సభ్యులు ఎస్‌పీ చందు, డీవీఎస్ లక్ష్మి పాల్గొన్నారు.